382) భూపాళం

ప॥ చెప్పవే నన్ను మన్నించి శ్రీపతి నాకు। యెప్పుడును జింతించే నిదేపనై నేను ॥

చ॥ పొలసి నీరూప మెట్టు పొడచూపేవో। యెలమి నాభాగ్య మిక నెట్టున్నదో।
అలరి నా కేబుద్ధి ఆనతిచ్చేవో। కలిగిననీమాయ యేగతి గడచేనో ॥

చ॥ వరుస నా కెట్లా గైవసమయ్యేవో। యింపై నాజన్మఫల మెట్టున్నదో।
పరగ నామతి నెట్టు పాయకుండేవో। కరుణానిధివి నిన్నేకరణి మెప్పించేనో ॥

చ॥ పనిపడి యెట్లా నీభక్తియిచ్చేవో నా-। మనసుచంచల మెట్టు మట్టుపడీనో।
యెనలేని నాతలపు యెఱిగి శ్రీవేంకటేశ। నను నేలితివి యెట్లా నాకోరిక చెల్లీనో ॥